# అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

**విశ్వంభర, సూర్యాపేట:**
సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ వి.సి చాంబర్లో బుధవారం మహిళా,శిశు ,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించి సీనియర్ సిటిజన్స్ తో ఆయన సమావేశం నిర్వహించారు . నవంబర్ 12 నుండి నవంబర్ 19 వరకు నిర్వహించే వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు(నవంబర్ 12) పోస్టర్లను ఆవిష్కరించడం, 2 వ రోజు(నవంబర్ 13) జిల్లా స్థాయి లో వృద్ధుల చట్టాలపై ఆరోగ్యం మరియు చురుకైన వృద్ధాప్యం పై అవగాహన కార్యక్రమం,3వ రోజు( నవంబర్ 14) వృద్ధాశ్రమాల్లో ఆటల పోటీలు వినోద కార్యక్రమాలు,4వ రోజు (నవంబర్ 15) వాకథాన్ సీనియర్ సిటిజన్స్ హక్కులపై అవగాహన ర్యాలీ నిర్వహించాలని, 5వ రోజు(నవంబర్ 17) జిల్లా స్థాయిలో వయో వృద్ధుల చట్టం-2007 పై అవగాహన ఏర్పాటు చేయాలని, 6వ రోజు (నవంబర్ 18) గ్రామస్థాయిలో సర్పంచ్ మరియు ఇతర ప్రతినిధుల తో అవగాహన కార్యక్రమాలు మరియు ప్రతి గ్రామం లో హెల్త్ క్యాంపు లు ఏర్పాటు చేయాలని, 7వ రోజు( నవంబర్ 19) జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహణ చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు .సీనియర్ సిటిజన్స్ ను కుటుంబ సభ్యులు ఇంట్లోనే మంచిగా చూసుకోవాలని,వృద్ధాశ్రమాలకు పంపించకూడదని, ప్రజావాణిలో సీనియర్ సిటిజన్స్ కు సంబంధించినవె ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయనిఅన్నారు. వయో వృద్ధుల కు సీనియర్ సిటిజన్ చట్టం ద్వారా కలిగే హక్కులను తెలియజేయాలని వారికి ఆరోగ్యం, పరిశుభ్రతపై




కూడా అవగాహన కల్పించాలని, ఎవరికైనా ఏమైనా సమస్య లు ఉంటే 14567 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలనీ ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ కె సీతారామా రావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వయో వృద్ధుల కొరకు ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించాలని సీనియర్ సిటిజన్ యాక్ట్ పై అవగాహన కల్పించాలని అన్నారు.అనంతరం సూర్యాపేట జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. 1 నవంబర్ 2025 నుండి 31 జనవరి 2026 వరకు బాల్య వివాహాల నిర్మూలనకై 100 రోజుల ప్రచారోద్యమం గోడ పత్రికను ఆవిష్కరించారు. బాల్య వివాహాలు గురించి సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ లైన్ 1098 కు తెలియజేయాలనీ విషయాలు గొప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహా రావు వయో వృద్ధులకమిటీ మెంబెర్స్, అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులు , సభ్యులు, జి. విద్య సాగర్ , హమీద్ ఖాన్ ,బోళ్ళు రాంబా బు, గజ్జల కృష్ణారెడ్డి, ,,కిరణ్మయి ,జావీద్ ఖాన్ , వినోద్ కుమార్ పాల్గొనారు.

## సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

**విశ్వంభర, నెల్లికుదురు:**
ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న ఫైరయ్యారు. స్థానిక విశ్రాంతిభవనంలో బుధవారం జరిగిన పార్టీ మండల సమావేశానికి ఆయనహాజరై మాట్లాడుతూ.. కేంద్రం ఉన్మాదంగా వ్యవహరిస్తూ, రాజ్యాంగ పరిరక్షణలో నిరక్ష్యం వహిస్తుందని దుయ్యబడ్డారు. సంక్షేమరంగాన్ని గాలికి వదిలిందన్నారు. కోట్లాది ఉద్యోగాల కల్పన ఊసే లేదని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆత్మీయ భరోసా,విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్,వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్ పెంచడం,కొత్తపెన్షన్ లు మంజూరు చేసి అమలు పరచాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు,తోట నరసయ్య,పెరుమాండ్ల బాబు గౌడ్,పుల్లయ్య,బాణాలయ కన్న,తోట యాకయ్య,పి వెంకన్న,ఎల్లయ్య పాల్గొన్నారు.

## ఉచిత చేపల పంపిణీని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్

**విశ్వంభర,సూర్యాపేట:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని రిజర్వాయర్లకు, చెరువులకు మత్స్య శాఖ ద్వారా ఉచిత చేపల పంపిణిని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కలెక్టర్ వి సి ఛాంబర్ లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంచాయతీ, ఇరిగేషన్, అగ్రికల్చర్, మత్స్య శాఖ అధికారులు అలాగే సొసైటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు.80-100 మి.మి. ల పొడవు ఉన్న పెద్ద చేప పిల్లలను పులిచింతల, యాతవాకిళ్ల రిజర్వాయర్లకు 37.99 లక్షల పెద్ద చేప పిల్లలు,186 శాశ్వత చెరువులకు 2.02 కోట్ల పెద్ద చేప పిల్లలు,35-40 మి.మి. ల పొడవు ఉన్న 97.67 లక్షల చిన్న చేప పిల్లల్లను 431 సీజనల్ కుంటల కు మొత్తం 4.40 కోట్ల రూపాయలతో కట్ల(బొచ్చ), రోహు(మోష్), మృగాల (గడ్డిచెప ) జాతులకు చెందిన 3.3816 కోట్ల చెప పిల్లలను ఉచితంగా పంపిణి చేయటం జరుగుతుందని స్పష్టం చేశారు.సూర్యాపేట జిల్లాలో దాదాపుగా చెరువులు, రిజర్వాయర్లు నిండి ఉన్నాయని తెలిపారు. చేప పిల్లలు వేసేటప్పుడు చెరువులు మూడో వంతు నీరుతో నిండి ఉండాలని తక్కువగా ఉంటే చేప పిల్లలు విడుదల చేయరాదని, నీరు కాలుష్యం కాకుండా చూడాలని ఎక్కడ అయితే చేప పిల్లలు పంపిణీ చేస్తారో ఒకరోజు ముందుగానే ఆయా చెరువు సొసైటీ కమిటీకి సమాచారం ఇవ్వాలని తర్వాత రోజు ఉదయమే చేప పిల్లలను పంపిణీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.రిజర్వాయర్లు పరిధిలో జిల్లా మత్స్యశాఖ అధికారి, జిల్లా ఇరిగేషన్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, మత్స్యశాఖ పారిశ్రామిక సొసైటీ అధ్యక్షుడు,10 మంది లైసెన్స్ ఉన్న సభ్యులు లతో కమిటీ ఏర్పాటు చేయాలని, శాశ్వత చెరువులు సొసైటీ పరిధిలో జిల్లా మత్స్యశాఖ అధికారి లేదా అతని తరపున ప్రతినిధి,ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, అట్టి చెరువు సొసైటీ ప్రెసిడెంట్,పదిమంది



సభ్యులతో కమిటీ ఏర్పాటు అవుతుందనిఅలాగే సీజనల్ కుంటలలో జిల్లా మత్స్య శాఖ అధికారి తరపున ఒక ప్రతినిధి, పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ, అట్టి చెరువు సొసైటీ ప్రెసిడెంట్,సొసైటీలోని 10 మంది సభ్యులతో కమిటీ ఏర్పడుతుందని తెలిపారు.ఆయా కమిటీ ఆధ్వర్యంలోనే చేప పిల్లలను రిజర్వాయర్లు ,చెరువులు కుంటలలో పంపిణి చేయాలని ఆయా కమిటీ ఆధ్వర్యంలోనే ఎన్ని పిల్లలు వేస్తున్నారో లెక్కించి వాటి యొక్క పరిమాణం బరువులు కొలవాలని అక్కడే అందరి సభ్యులతో సంతకం తీసుకోవాలని అట్టి వివరాలను టీ మత్స్య యాప్ లో అప్లోడ్ చేయాలని చెరువు లో చేపపిల్లలను విడుదల చేసేటప్పుడు స్థానిక ప్రజాప్రతినిధుల్ని తప్పనిసరిగా ఆహ్వానించాలని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందని సొసైటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరిస్తూ అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రతి ఒక్కరు చొరవ తీసుకుని చేప పిల్లలు మంచిగా ఎదిగేలా సహకరించి మత్స్య కారుల జీవనాధారం మెరుగుపడేలా చూడాలని, మంచిగా చేపలను పెంచటం ద్వారా ప్రజలకు పోషకాహారం అందించాలని సూచిం చారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా మత్స్యశాఖ అధికారి బి నాగులు నాయక్,హాజరయ్యారు.

## ప్రధాన రహదారులలో ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్లు

**విశ్వంభర,బోడుప్పల్:**



ప్రధాన రహదారులలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని సదుద్దేశంతో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దాన గళ్ళ అనిత యాదగిరి ప్రభుత్వ అధికారులతో చర్చించి బుధవారం నాడు రోడ్డు మార్గంలో స్పీడ్ బ్రేకర్లను వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోడుప్పల్ నుండి మల్లాపూర్ వెళ్లే ప్రధాన మార్గంలో రాజీవ్ నగర్ కమాన్, దేవేందర్ నగర్ కాలనీ పేస్టు వెళ్లే రహదారిలో నిత్యం వాహనాలు వేగంగా వెళుతూ ప్రమాదాలు జరుగుతొండడంతో ప్రమాదాల నివారణ కోసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాన గళ్ళ యాదగిరి,డివిజన్ అధ్యక్షుడు గోపురాములు, నానాజీ,కాలనీవాసులు పనులను వీక్షించారు.

## బిఎస్పి మండల అధ్యక్షుడిగా నకిరేకంటి నరేష్..

**విశ్వంభర, రామన్నపేట:**
యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల బహుజన్ సమాజ్పార్టీ రామన్నపేటమండల అధ్యక్షులుగా నకిరేకంటి నరేష్ నియమితులయ్యారు. రామన్నపేట మండల కేంద్రంలో జరిపిన నా యకుల సమావేశంలో బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్, నల్గొండజిల్లా అధ్యక్షుడు కత్తులకాన్షీరామ్ ఆయనను నియమించారు. ప్రజా, రైతు సమస్యలను మండలంలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంతో బిఎస్పి బలోపేతానికి కృషి చేస్తానని నరేష్ అన్నారు. నకిరేకల్ నియోజకవర్గం గెలుపు సాధించడమే లక్ష్యంతో ఇన్చార్జ్ గూని రాజు, ఉపాధ్యక్షుడు పావురాల నరసింహ లు ఉన్నారు.



## శబరిమల యాత్రకు ఉచిత రవాణా సదుపాయాలు కల్పించాలి

**విశ్వంభర, సిద్దిపేట :**



అయ్యప్ప స్వాములకు శబరిమల యాత్రలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత రవాణా సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించాలన్నారు తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి.సిద్దిపేటలోని అయ్యప్ప దేవాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక న్యాయం సాధన కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. న్యాయవాదుల రక్షణ చట్టాల కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిద్దిపేట కోర్టు మాజీ అధ్యక్షుడు దేవునూరి రవీందర్, పునేందర్, లింగారెడ్డి స్వామి, మల్లేష్ స్వామి, గ్యార రవి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లు చెల్లించాలి

**విశ్వంభర, జూలూరుపాడు:**
మధ్యాహ్నం భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలూరుపాడు మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి ఐ టి యు మండల నూతన కన్వీ నర్ గా బోడ అభి మిత్ర ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు కార్యక్రమంలో సిఐటియు నాయకులు నీలిమ, వెంకటలక్ష్మి రాజ్యలక్ష్మి ,తిరుపతమ్మ ,విజయలక్ష్మి, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**విశ్వంభర మేడిపల్లి**
జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో ఐకెపిఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాముని మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ ,ప్రజా ప్రతినిధులు మరియు రెవెన్యూ అధికారులు రైతులు గ్రామ ప్రజలు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మేడిపల్లిమండల మార్కెట్కమిటీడైరెక్టర్ బలగం రాజేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి సీనియర్ నాయకులు మార్గం నరసారెడ్డి మండల ఎస్సీసెల్ అధ్యక్షులు మేదరిలాజర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ యూత్ సభ్యులు మార్గం నవీన్ మధుకర్ రాజేందర్ ప్రవీణ్ రాజు భీమేష్ ఐకెపి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు

**విశ్వంభర, మహబూబాబాద్:**
మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాంశాల ఆవరణంలో బుధవారంజిల్లాస్థాయి యువజన ఉత్సవాలు -25 ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ యువజన ఉత్సవాలు పురస్కరించుకొని దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని యువతీ యువకులు వివిధ సామాజిక అంశాలు, విద్య, క్రీడా, సాంస్కృతిక, వ్యాసరచన, కవిత్వం, ఎగ్జిబిషన్స్, పెయింటింగ్స్, కథా రచనలు, జానపద నృత్యం, తదితర అంశాలలో జిల్లా స్థాయి నుండి వచ్చిన యువతీ, యువకులు తమ ప్రతిభ ను కనబరచడానికి ఒక మంచి వేదికగా ఉంటుందన్నారు, యువతి,యువకులు విద్యతోపాటు, క్రీడలు సామాజిక అంశాలలో ముఖ్యపాత్ర వహించాలని సూచించారు, తద్వారా మానసిక శారీరకంగా దృఢంగా ఉండి ఎలాంటి పరిస్థితులైన ఎదురుకోవడానికి దోహదపడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ జిల్లాస్థాయి కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి జనవరి 12 నుండి న్యూఢిల్లీలో జరగబోయే జాతీయస్థాయి ఉత్స



వాల కు పంపడం జరుగుతుందనిన్నారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా క్రీడల అధికారిని జ్యోతి, సైన్స్ అధికారి అప్పారావు, యువజన ఉత్సవాలకు హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడారు,వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలను వారు తిలకించారు,ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్, అప్పారావు, శ్యామలాదేవి, కీర్తన రెడ్డి, సురేష్, శ్రీరాములు, శ్రీలత, సునీత, ఎండి నయీమ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**విశ్వంభర, కేసముద్రం**



కేసముద్రం మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన అనంతరం సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కోడిగుడ్ల బిల్లులు, వేతనాలు రాక నెలలు గడుస్తున్న తెచ్చిన అప్పుల కాడ వడ్డీలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని, వంట గదులు లేక వర్షాలకు కట్టెలు తడిసి కట్టెలు మండకపోవడంతో పొగతో మిడ్ డే మిల్స్ కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు పౌష్టి కాహారం, అందించడంలో మధ్యాహ్న భోజన కార్మికులు ముఖ్య భూమికి పోషిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను విస్మరించి శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు వంటగ్యాస్ ,కోడిగుడ్లు సప్లై చేయాలని, పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా మధ్యాహ్న భోజన కార్మికులకు నేలకురూ .10,000 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినారు. అదేవిధంగా ఈనెల 14వ తారీఖున కేసముద్రం మండల కేంద్రంలోని సిఐటియు ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగే సిఐటియు మండల మహాసభను కేసముద్రం, ఇనుగుర్తి మండలాల సిఐటియు అనుబంధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. జ్యోతి, సుజాత, శ్రీలత , గాడి పెల్లి లలిత, మంగమ్మ , మల్లమ్మ ,లలిత, రేణుక, వినోద తదితరులు పాల్గొన్నారు.

## 12 మందికి సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతి

**విశ్వంభర,మహబూబాబాద్,:**
వివిధ జిల్లాలలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లను సూపరింటెండెంట్లుగా పదోన్నతులు కల్పించి జిల్లాకు కేటాయించిన ఉద్యోగులకు బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నియామక ఉత్తర్వులు జారీచేశారు. జిల్లాకు కేటాయించిన 12 మంది సూపరింటెండెంట్లను జిల్లాలోని జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో నియామక ఉత్తర్వులను కల్పించారు.అందులో బి.వీరభద్ర రావు మహబూబాబాద్ మండల ప్రజా పరిషత్, జి. మల్లికార్జున రావు జిల్లా ప్రజా పరిషత్ నకు, నాగమల్లెశ్వర్ రావు కురవి మండల ప్రజా పరిషత్, ఏ.పృధ్వీ రాజ్ గూడూరు మండల ప్రజా పరిషత్, సి.హెచ్ శ్రీనివాస్ కేసముద్రం మండల ప్రజా పరిషత్, ఎం. కృష్ణ గంగారం మండల ప్రజా పరిషత్, సిద్ది శ్రీనివాస్ దంతాలపల్లి మండల ప్రజా పరిషత్, కె.జయ కొత్తగూడ మండల ప్రజా పరిషత్, ఎస్.మహేందర్ రెడ్డి పెద్దవంగర మండల ప్రజా పరిషత్, డి.శైలజ కుమారి చిన్నగూడురు మండల ప్రజా పరిషత్, రేణుక దేవి నరసింహులపేట మండల ప్రజా పరిషత్, డి.రాజేశ్వరీ తొర్రూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయాలకు సూపరింటెండెంట్లుగా పదోన్నతి కల్పించి నియమించారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై దృష్టి సారించాలి

**విశ్వంభర, జూలూరుపాడు:** రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. జూలూరు పాడు పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేయకురించే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు సైబర్ నేరలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ బాధావతు రవి, హెడ్ కానిస్టేబుల్ దయానందం, సూర్యం తదితరులు పాల్గొన్నారు

## లక్ష్యం నెరవేరేలా కొనుగోళ్ళు జరపాలి..

**విశ్వంభర,నెల్లికుదురు:**



జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళ లక్ష్యం నెరవేరేందుకు వ్యవసాయ,సహకార,గిరిజన కార్పొరేషన్, డీఆర్డీఏ,ఐకెపి,పౌరసరఫరాలు, తహసిల్దార్లు పక్కా ప్రణాళికతో కృషి చేయాలని జిల్లా పాలనాధికారి అద్వైత్ కుమార సింగ్ అన్నారు. ఈ మేరకు జిల్లాలో అన్ని వసతులతో 2005 ధాన్యం కొనుగోలు సెంటర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని నెల్లికుదురు,రామన్నగూడెం ఐకెపి సెంటర్స్ పరిధిలోని కొనుగోలు కేంద్రాలతో పాటు, స్థానిక కేజీబీవీ విద్యాలయాన్ని కలెక్టర్ బుధవారం తహసిల్దార్ చంద నరేష్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి వెంట వెంటనే తరలించాలని, రైతుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసి డబ్బులు త్వరగా రావడం కోసం నివేదికలు పంపాలన్నారు. ఎఫ్ క్యూ నాన్స్ ప్రకారం ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలనీ తద్వారా రైతులకు మంచి గిట్టుబాటు ధర వచ్చి లబ్ధి పొందుతారని సూచించారు.ధాన్యం రవాణా విషయంలో వాహనాలను నిత్యం సిద్ధంగా ఉంచుకోవాలని, హమలీలు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.కజీబీవీ ని సందర్శించి స్టోర్ గది, టాయిలెట్స్, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, పరిసరాలను పరిశీలించారు, పిల్లలకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ లపై అవగాహన కల్పించి సిబ్బంది షెడ్యూల్ ప్రకారం పై కార్యక్రమాలు నిర్వహించాలని, నూతన విద్యా విధానం డిజిటల్ తరగతులు ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించే విధంగా బోధనలు ప్రత్యేక తరగతులు నిర్వహించాలనీ సూచించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ నరేష్,సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

**విశ్వంభర గుండాల**




గుండాల మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వస్తాకొండూర్ జంపాల రాజు ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ అందుకున్న సందర్భంగా శ్రీరంగము నరసయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు విశ్వంభర రిపోర్టర్ వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది.